ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక













# ఘనంగా ప్రజాస్వరం చైర్మన్ జన్మదిన వేడుకలు



మేడ్చల్, ఆగస్టు 25 ప్రజాస్వరం

ప్రజాస్వరం చైర్మన్ పురం మహేశ్వర్ జన్మదిన వేడుకలను మేడ్చల్ పట్టణంలో మేడ్చల్ మండల విలేకరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు మాట్లాడుతూ ప్రజాసేవలో విలేకరుల సేవ అత్యంత కీలకమైందని అన్నారు. గతంలో మేడ్చల్ నియోజకవర్గ విలేకరిగా విధులు నిర్వహించి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన పురం మహేశ్వర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్ద నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డిలు మహేష్ యాదవ్ పాల్గొన్నారు.




## కండ్లకోయ చెరువులో డ్రైనేజీ నీటిని కలిపితే ఊరుకోం



మైల్ స్టోన్స్ కమర్షియల్ కాంప్లెక్స్ పై ఎందుకంత ప్రేమ

డ్రైనేజీ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరుపై ప్రజల ఆగ్రహం

**మేడ్చల్, ఆగస్టు 25 ప్రజాస్వరం :**

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కండ్లకోయ గ్రామ ప్రజలు షాక్ ఇచ్చారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలో నిర్మించిన మైల్ స్టోన్ కమర్షియల్ కాంప్లెక్స్ నుండి వచ్చే మురికి నీటిని కండ్లకోయ లోని పోలుకమ్మ చెరువులో కలిపేందుకు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చేసిన ప్రయత్నాలను గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. డ్రైనేజీ వాటర్ ను ఎలాంటి ఫిల్టర్ చేయకుండా చెరువులో కలపడం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందని,డ్రైనేజ్ వాటర్ ను ఎట్టి పరిస్థితుల్లో కండ్ల కోయ గ్రామ చెరువులో కల్పనివ్వమని ఆ గ్రామస్తులు తెలిపారు. మైల్ స్టోన్u కమర్షియల్ కాంప్లెక్స్ నుంచి వచ్చే మురికి నీటిని కండ్లకోయలోని పోలుకమ్మ చెరువులో కలిపేందుకు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అజ్మీర స్వామి నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్న గారి ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది జెసిబి సహాయంతో మురికి నీటిని స్థానిక చెరువులో కలిపి ఎందుకు ప్రయత్నం చేయగా ఆ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. గ్రామస్తులను కాదని ఒక ప్రైవేట్ కంపెనీకి మున్సిపల్ అధికారులు ఎందుకు వత్తాసు పలుకుతున్నారని, డ్రైనేజీ నీరు చెరువులో కలవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రజల ఆరోపిస్తున్నారు. అయితే గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు, ప్రజల ఆరోగ్యం కన్నా ప్రైవేటు సంస్థల పైననే ప్రేమ ఎక్కువ చూపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా మురికి నీటిని చెరువులో కలిపే ప్రయత్నాన్ని ఆపాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వనదుర్గమ్మకు మొక్కులు



మెదక్, ఆగస్టు 25 (ప్రజా స్వరం) : దేశంలోనే రెండో వన దుర్గామాత ఆలయం ప్రసిద్ధి చెందింది. పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో ఆదివారం నెలకొన్న వాతావరణం. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వనదుర్గమ్మ దర్శనానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి భక్తులు ముందుగా చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి, వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పళ్లు, మేళ తాళాలతో బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## ఈమె అదృష్టవంతురాలు



**వికారాబాద్, ఆగస్టు 25 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం నావంద్గి రైల్వే స్టేషన్ పాత రైల్వే గేట్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు దాటే క్రమంలో అకస్మాత్తుగా రైలు కదలడంతో ఓ మహిళ ధైర్య సాహసాలు ప్రదర్శించి తన ప్రాణాలను దక్కించుకుంది. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో వీడియో వైరల్ అయ్యింది. బషీరాబాద్ మండల కేంద్రంలోని నవాంద్గి రైల్వే స్టేషన్ వద్ద ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్ సమీపంలో టాకీ తాండాకు చెందిన ఓ మహిళ పట్టాలు దాటేందుకు అడ్డంగా ఉన్న ఆగి ఉన్న గూడ్స్ రైలు భోగిల కింది నుంచి రైలు పట్టాలు దాటేందుకు ప్రయత్నించిన క్రమంలో ఒక్కసారిగా గూడ్స్ రైలు వేగంగా కదలడంతో అప్రమత్తమైన మహిళ వెంటనే రైలు పట్టాల మధ్య పడుకుంది. రైలు వేగంగా కదులుతున్న సమయంలో ఎలాంటి తత్తర పాటు కు లోనవ్వకుండా తన శరీర భాగాలు రైలు భోగి లకు తగలకుండా పట్టాల మధ్యన పడుకుంది. ఈ సమయంలో ఆమె ఎంతో చాకచక్యంగా తన వద్ద ఉన్న చున్నీని ముఖంపై కప్పుకుని పడుకుంది. హఠాత్తుగా చోటు చేసుకున్న ఈ ఉదంతాన్ని చూసిన వారు అప్రమత్తమై ఆమెను కాపాడేందుకు సూచనలు ఇచ్చారు. వారి సూచనల మేరకు గుడ్స్ రైలు బోగీలు పూర్తిగా దాటే వరకు మహిళ ఎలాంటి జంకు లేకుండా పడుకుంది. రైలు వెళ్లిపోయిన తరువాత ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడింది . రైలు కింద పడుకుని ప్రాణాలు కాపాడుకున్న మహిళ దృశ్యాలను అక్కడే ఉన్న స్థానికులు వీడియో తీయడంతో ఈ విషయం వైరల్‌గా మారింది.



## నిరు పేదలందరికీ సంక్షేమ పథకాలు

**వికారాబాద్, ఆగస్టు 25 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు.

## జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభం

**వికారాబాద్, ఆగస్టు 25(ప్రజా స్వరం) :**

పరిగి ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు కృష్ణమూర్తి, పరమటి రఘు, క్రాంతి, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరణ



**వికారాబాద్, ఆగస్టు 25(ప్రజా స్వరం) :**

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి , మోమిన్ పెట్ బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సంగారెడ్డి ,మోమిన్ పేట్ట్ మండల మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీ లు శరణారెడ్డి, భారీ సంఖ్యలో గ్రామ యువజన సంఘం యువకులు ,బీజేపీ యువ మోర్చా నాయకులు ఆశి రెడ్డి ,మాజీ బీజేపీ మండల అధ్యక్షులు బుజంగా రెడ్డి ,విగ్రహనికి స్థల దాత రామచంద్ర రెడ్డి ,వెంకట్ రెడ్డి ,గ్రామ యువ సింహాలు ,గ్రామ పెద్దలు ,గ్రామ ప్రజలు ,ఉద్యోగస్తులు ,వ్యాపార వేత్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చిన బీజేపీ నాయకులు



**వికారాబాద్, ఆగస్టు 25(ప్రజా స్వరం) :**

వికారాబాద్ పట్టణంలో అస్సాం బేకరీ నుండి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు గుంతల రోడ్డును ఆదివారం బీజేపీ నేతలు పూడ్చారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి మిగిలిన రోడ్డు కూడా వేస్తారని, మున్సిపల్ సమస్యలను పరిష్కారం చేయాలని కనువిప్పు కలిగేలా భారతీయ జనతా పార్టీ వికారాబాద్ ప్రజల పట్ల గౌరవ నిబద్ధతను చాటుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా నాయకులు పోకల సతీష్, బుస్స శ్రీకాంత్, మా శారద హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, టౌన్ ప్రెసిడెంట్ నరోత్తం రెడ్డి, మాజీ టౌన్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణరెడ్డి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.